# నిండు మనుషులు




కందుకూరి రమేష్ బాబు

# నిండు మనుషులు

కందుకూరి రమేష్ బాబు

# నిండు మనుషులు

సామాన్యశాస్త్రం సంకలనం

**నిండు మనుషులు:**
రచన: కందుకూరి రమేష్ బాబు ©
సంపాదక సహకారం: కాసుల ప్రతాపరెడ్డి, బి.సుమబాల

ప్రచురణ: సామాన్యశాస్త్రం

డిసెంబర్, 2010. ప్రతులు : 1000

ఇది సామాన్యశాస్త్రం మూడు పుస్తకాలనుంచి ఎంపికచేసిన వ్యాసాల సంపుటి. ఇందులోని ఇరవై ఐదు వ్యాసాల్లో తొలి తొమ్మిది వ్యాసాలు మొదట అమెరికానుంచి వెలువడే వెబ్ జర్నల్, www.koumudi.netలో ప్రచురితమయ్యాయి. తర్వాతి మూడు వ్యాసాలు ఆదివారం ఆంధ్రజ్యోతి అనుబంధంలో, మిగతావి సాక్షి ఆదివారం సంచిక, ఫన్‌డేలో ప్రచురితమయ్యాయి.

వెల : వ్యక్తుల కోసం రూ.10/–
సంస్థలు, కార్యాలయాలు, లైబ్రరీలకి రూ. 50/–, విదేశాలకి : $10

ముద్రణ:

నిండు మనుషులు | పుటలు


01. నూర్ మహ్మద్ 01
02. రామకృష్ణ 07
03. దరిపల్లి రామయ్య 15
04. విమలమ్మ 23
05. పోల పిచ్చయ్య 35
06. అనుమల బాబురావు 45
07. గుడివాడ నాగరత్నం నాయుడు 61
08. నిసార్ 81
09. ఉమ్మెత్తల లీలావతి 101
10. మేఘరాజ్ అగర్వాల్ 113
11. గుడికాడి చినఐలయ్య 121
12. కొలచల చంద్రశేఖర్ 131
13. ఉత్తకాళ్ల లక్ష్మి 139
14. ఎన్.డేనియల్ 149
15. పోచిరాజు రామకృష్ణ 157
16. షరీఫా అస్రఫ్ జహాన్ 165
17. జిన్న భారతమ్మ 175
18. కలిదిండి వెంకటరాజు 183
19. కె.నర్సింహారెడ్డి 193
20. కరంటు నర్సింహా 203
21. ఝాన్సీరాణి 213
22. ఓదెల యాదయ్య 221
23. చోడవరపు శ్రీనివాసరావు 227
24. గోస్కొండ బాల్‌రెడ్డి 233
25 పిట్టల రామచంద్రం 239

blank

సేవ చేసే చేతులే ముకుళిత హస్తాలు

నూర్‌బాయ్ జిందాబాద్

అభిమానిగా తనది ఇరవై ఆరేళ్ల కెరీర్ అంటాడు నూర్‌బాయ్. అయితే, ఒక్క పైసా కూడా చిరంజీవి వద్దనుంచి తీసుకోకుండా సేవానిరతిగల అభిమానిగా ఇతడు నెలకొల్పిన విలువల గురించి ఎంత మాట్లాడుకున్నా తరగదు.



1

# నూర్ మహ్మద్

సికింద్రాబాద్‌లోని ఆల్ఫా హోటల్ పక్కనుంచి అర కిలోమీటరు నడిస్తే మోండా మార్కెట్. ఆ మార్కెట్ కూడలికి ఎడమవైపు ఉదయం తొమ్మిదింటినుంచి సాయంత్రం ఆరింటిదాకా ఓ మనిషి సినీ నటుడు శత్రుఘ్నసిన్హాను పోలి ఉండి కనిపిస్తాడు. అతడి పరిచయమే ఈ కథనం.

అతడ్ని పోల్చుకోకపోతే, ఆ పక్కనే పార్క్‌చేసి ఉన్న ఎపి10 ఎఎ921 నంబరు కెనెటిక్ నోవా బైక్ వద్దకు వెళ్లండి. ఆ ఎరుపురంగు బండిపై పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి అని ఉంటుంది. చూసి, మీరు తల తిప్పేలోగా చెరుకుబండి పక్కనుంచి చిరునవ్వుతో అతడు మిమ్మల్ని సంప్రదిస్తాడు. చెరుకురసం ఇచ్చి పలకరిస్తాడు.

అందరూ నూర్‌బాయ్ అని పిలుచుకునే ఈ నూర్ మహ్మద్(42) ఎత్తుగా, లావుగా ఉండే ఓ మెత్తటి మనిషి.

అతడు నడిపేది చెరుకుబండి. అదే అతడి జీవనాధారం.

ఈ ట్విన్ సిటీస్‌లో అంటే హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ఇటువంటి 'ఇస్టీలు బండి' తన వద్ద కాకుండా ఓ రెండు మూడుంటాయి. అంతే, అంటూ ప్రారంభిస్తాడు నూర్ మహ్మద్.

ఇంతలో కమ్మగా తీయగా నూర్‌బాయ్ చేతులమీద తయారైన చెరుకురసం మీ గొంతు దిగిందా...జేబులోంచి నాలుగు రూపాయలు చెల్లించండి. మరింత వివరంగా మాట్లాడుకుందాం.

+++

చెరుకుబండి పక్కనే ఓ తమలపాకుల బడ్డీ ఉంటుంది. అది తన తండ్రి పీర్ మహ్మద్ తనకిచ్చిన ఏకైక ఆస్తి, అంటాడు నూర్‌బాయ్. అయితే తన తండ్రి మరణించాడని, తన తల్లి యూసఫ్‌బీ, శ్రీమతి అనీస్ ఫాతిమా, కూతుళ్లు నస్రీన్, నఫీసాలు, కొడుకు ఫర్వేజ్ మహ్మద్‌లు–ఇదీ నా కుటుంబం అని చెబుతాడు. బాలంరాయిలోని ఒక అద్దె ఇంట్లో తమ నివాసం అని వివరిస్తాడు.

ఇక అతడి ప్రవృత్తులు?

వాటి గురించి చెబితే అదొక సేవాదళం. అవును, సేవా బలగం.

+++

నూర్‌బాయ్ చిరంజీవి, పవణ్ కళ్యాణ్ ఫాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్.

పేరుకు మోండా మార్కెట్ కమిటీ అంటాడుగానీ జంటనగరాల్లో ముఖ్యంగా సికింద్రాబాద్‌లో తనదే పెద్ద అభిమాన సంఘం.

తన అభిమానాన్ని ఆయన కెరీర్ అని అంటాడు. ఒకటికాదు రెండుకాదు, అభిమానిగా తనది ఇరవై ఆరేళ్ల కెరీర్ అంటాడు. అయితే, ఒక్క పైసా కూడా చిరంజీవి వద్దనుంచి తీసుకోకుండా సేవానిరతిగల అభిమానిగా ఇతడు నెలకొల్పిన విలువల గురించి ఎంత మాట్లాడుకున్నా తరగదు. అదీ, విశేషం.

నిజమే. ఇతడు రక్తదానాలు, అన్నదానాలనే కాదు, అవి ఎలాగూ చేస్తూనే ఉంటాడు. దురదృష్టవశాత్తూ సునామి వంటి విపత్తులు సంభవిస్తే డిసిఎం వ్యాన్లనిండా బియ్యం, పాలపొడి, కూరగాయలు, బట్టలతో ఎందరో ఆపన్నులను ఆదుకుంటూ ఉంటాడు.

ఇలా అభిమాన సంఘం పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఒక విశేషమైతే, తన ప్రవృత్తి అయిన సేవారంగానికి వనరులను సేకరించుకునే తీరు మరో విశేషం. దాని గురించీ తప్పక చెప్పుకోవాలి.

+++

నూర్‌బాయ్ సీజనల్ వ్యాపారాలు చేస్తాడు. సంక్రాంతి వస్తే పతంగులు, హోలీ వస్తే రంగులు, రాఖీ పౌర్ణమి వస్తే రాఖీలు, రంజాన్ వస్తే సేమియాలు, దీపావళి వస్తే పేనీలు; ఇలా నూర్‌బాయ్ ఆయా పండుగల సందర్భంలో తలమునకలై ఎంతో కొంత సంపాదిస్తాడు. అలా వచ్చిన డబ్బులు కూడబెట్టి వాటితోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటాడు.

ఇలా, ఏడాదిగా సీజనల్ వ్యాపారాల ద్వారా సంపాదించిన డబ్బులకు తోడు ఫాన్స్ ఇచ్చే విరాళాలు కొంత, మిత్రులు అందించే తోడ్పాటు మరికొంత-ఇలా నూర్‌బాయ్ సేవాకార్యక్రమాలకు ఆటంకం అన్నదిలేదు. అవి నిర్విఘ్నంగా సాగిపోవలసిందే.

అన్నట్టు, నూర్‌బాయ్ గురించి మరో ముచ్చట చెబితేగానీ అతడి వ్యక్తిత్వం ఎలాంటిదో అర్థం కాదు.

ఒక మిత్రుడు నూర్‌బాయ్‌ని పరేషానే చేశాడు. ఇతడిని మధ్యవర్తిగా వుంచి తీసుకున్న డబ్బులు ఎగవేశాడు. దాంతో ఆ రుణభారాన్ని తీర్చేందుకు నూర్‌బాయ్ సౌదీ అరేబియా వెళ్లి కొంతకాలం కుక్‌గా పనిచేసి వచ్చాడు. ఇవ్వాల్సిన డబ్బులు జమకాగానే అక్కడ్నుంచి వెనుదిరిగాడు. మాటపోతుందనే ఇంత పని చేశాడట!

మరో సంగతి– సౌదీలో తమ యజమాని చెప్పాడని, నాలుగు క్వింటాళ్ల గ్రానైట్ ఫలకాన్ని ఒక్క ఉదుటున నలుగురు తలకెత్తుకుని హోటల్లోకి తీసుకొద్దామని బయల్దేరారట. అందులో ఇద్దరు ఆ బరువు భరించలేక చేతులెత్తేస్తే తానూ మరొకరు కలిసి అంతటి బరువును పంటిబిగువున అదిమిపట్టి ఆ ఫలకాన్ని చేర్చాల్సిన స్థలానికి చేర్చారట. అప్పుడే ఇతడి వెన్నుపూసలో ఒక జాయింటు కదిలింది.

ఇక అప్పటినుంచీ నొప్పి. రెండు లక్షలు ఖర్చయినా ఆ నొప్పి తగ్గలేదు. ఆ నొప్పి కారణంగానే తాను చక్కటి కుక్ అయిఉండి కూడా ఆ పని మానేయాల్సి వచ్చిందని విచారంగా చెప్పాడు నూర్‌బాయ్.

ప్రస్తుతం ఈ చెరుకుబండి, సీజనల్ వ్యాపారాలు– వీటితో ఇటు కుటుంబ అవసరాలు తీర్చుకుంటూ అటు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు నూర్‌బాయ్. ఇదీ, అభిమానంగల ఈ మనిషి తీరుతెన్నులు.

+++

నూర్‌బాయ్ ప్రస్తుతం అతడి శ్రీమతి సలహా మేరకు ఐదుగురు నిరుపేద జంటలను ఒక్కటి చేసే ఓ పెద్ద కార్యక్రమం తలకెత్తుకున్నాడు.

జంటనగరాల్లోని హిందు, ముస్లిం, క్రిస్టియన్ మతాలకు చెందిన ఐదు నిరుపేద జంటలను చేరదీసి వారికి వైభవంగా వివాహం జరిపిస్తున్నాడు. వివాహంతోనే సరిపెట్టకుండా, వారి సంసారానికి కావలసిన సరంజామా కూడా ఇప్పిస్తున్నాడు. ఒక్కో వస్తువును ఒకరి సహాయంతో, అంటే మంగళసూత్రం ఒకరు, బీరువా ఒకరు, ఇలా నలుగురి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నాడు. ఆ వేడుకకు ఏర్పాటుచేసే వంటలు, ఇతర అవసరాలనూ మిగతా కొందరి సహకారంతో సమకూర్చుకుంటున్నాడు.

ఈ వివాహ మహోత్సవానికి కావలసిన డబ్బులకోసం బెన్‌ఫిట్ షోలు నిర్వహించాలని కూడా నూర్‌బాయ్ ప్రయత్నించాడు కానీ కుదరలేదు. ఏమైనా చిరంజీవి, పవన్ కళ్యాణ్ అసోసియేషన్ మిత్రులంతా గత మూడు నెలలుగా ఇదే పనిమీద బిజీ బిజీగా ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 2న అంటే పవన్ కళ్యాణ్ బర్త్‌డే సందర్భంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నాడు. నిజానికి చిరంజీవి బర్త్‌డే రోజే ఈ కార్యం జరగాలి. కానీ ఆ రోజుల్లో రాఖీ పౌర్ణమి వస్తున్నందున వాయిదా వేసుకున్నానని నూర్‌బాయ్ చెప్పాడు.

+++

ఈ వివాహానికి సుమారు రెండువేల మంది హాజరుకావచ్చని చెప్పి ఆశ్చర్యపరిచాడు నూర్‌బాయ్. అవును. పెళ్లాడే జంటలతరఫున వారి బంధుమిత్రులంతా హాజరుకావచ్చు.

కనీసం పెళ్లికూతురు తరపున వంద, పెళ్లి కొడుకు తరపున వంద– అంటే ఐదు జంటల తరపున మొత్తం వేయిమంది హాజరవుతారు. వీరు కాకుండా చిరంజీవి ఫ్యాన్స్ వేయిమంది వరకు వస్తారు. ఇలా మొత్తం రెండువేలమందితో ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరపబోతున్నాం, వివరించి చెప్పాడు నూర్‌బాయ్.

వెన్యూ ఎక్కడ అంటే, సికింద్రాబాద్‌లోని జురాష్ట్రియన్ క్లబ్‌లో, అన్నాడు. ఈ సంబరానికి మీరు తప్పక రావాలి, హృదయపూర్వకంగా ఆహ్వానించాడు నూర్‌బాయ్.

ఆ తర్వాత ఒక్క క్షణం ఆలోచించి ఇలా చెప్పాడు:

పేదవాడికీ ఆకాశమంత పందిరి వేసుకోవాలని ఉంటుంది. కానీ సాధ్యమా? అందుకే వారి ఆశలు తీర్చడం అభిమానులుగా మా కర్తవ్యం అనుకున్నాం. అందుకే ఈ వివాహ మహోత్సవాన్ని గ్రాండ్‌గా నిర్వహిస్తున్నాం.

అన్నట్టు ఈ కార్యక్రమానికి మరిన్ని ప్రత్యేకతలున్నాయి. ఒకవైపు వివాహం జరుగుతుండగా, మరోపక్క రక్తదాన శిబిరం నిర్వహిస్తాం. మరేంలేదు, వివాహానికి వచ్చిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేలా ప్రోత్సహించాలన్నదే మా ఉద్దేశ్యం. ఇక ఉత్సవం పొడవునా అభిమానుల డాన్స్ ప్రోగ్రాంలూ ఎలాగూ ఉంటాయి. అంతా ఒక పండగ. ఈ పండుగకు మీరు తప్పక రావాలి, రిక్వెస్టు చేశాడాయన.

విన్నారా, ఈ కార్యానికి రండి. లేదంటే మీకు వీలైనపుడు ఒకసారి మోండా మార్కెట్‌కు వెళ్లండి. నూర్‌బాయ్ చేతులమీదుగా ఓ గ్లాసెడు చెరుకురసం తాగితే, తర్వాతి కార్యక్రమం గురించి మీరే తెలుసుకుంటారు.

థాంక్యూ.

కౌముది.నెట్.,సెప్టెంబర్, 2007

నూర్ మహ్మద్,
ఇం.నెం. 1-13-47, బాలంరాయి,
సికింద్రాబాద్, ఆంధ్రప్రదేశ్, భారత్.
మొబైల్ : 99089 96353

స్పందన:
మీరు కొత్తగా మొదలుపెట్టిన 'అ'సామాన్యులు శీర్షిక మీ పత్రికకే హైలైట్.
ఈ పత్రిక విడుదలైన రెండో రోజే అతడి గురించిన వార్తలు
అన్ని పత్రికల్లో వచ్చాయి. అందరికంటే ముందుగా వార్తను
అందించిన కౌముది ఆంధ్రప్రదేశ్ పత్రికలకు ధీటుగా ఉంది.
–పి.రమాకాంత్‌రావు, చెన్నై

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=111**